ప్రగతి పథంలో తాడంకి

- నాలుగున్నరేళ్లలో అభివృద్ధి, సంక్షేమానికి రూ.22.93 కోట్ల ఖర్చు
- ప్రారంభానికి సిద్ధంగా సచివాలయం, ఆర్బీకే, హెల్త్ సెంటర్
- 40 ఏళ్లుగా లేని అభివృద్ధి నాలుగున్నరేళ్లలో సాకారం

పమిడిముక్కల: గ్రామ స్వరాజ్యం దిశగా జగనన్న పాలనలో పల్లెలు ప్రగతి పథలో పయినిస్తున్నాయి. సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ఏర్పాటుతో ప్రజల ముంగిటకే పౌర సేవలు అందుతున్నాయి. ఇందుకు అవసరమైన మౌలికసదుపాయాలన్నీ అందుబాటు లోకి వచ్చాయి. మండలంలో ఒక్క తాడంకి గ్రామం లోనే నాలుగున్నరేళ్లలో రూ.22.93 కోట్లు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఖర్చు చేశారు.

అందిన పథకాలు..నిధులు

తాడంకిలో నాలుగు వేల మంది జనాభా ఉన్నారు. ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ కృషితో వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అందజేసిన సంక్షేమ పథకాల వివరాలు.. జగనన్న అమ్మ ఒడి 315 మందికి రూ.1.43 కోట్లు, విద్యాదీవెన 215 మందికి రూ.74.25 లక్షలు, వసతిదీవెన 148 మందికి రూ.25.71 లక్షలు, రైతు భరోసా 374 మందికి రూ.1.73 కోట్లు, ఉచిత పంటల బీమా 232 మందికి రూ.30.80 లక్షలు, సున్నా వడ్డీ పంట రుణాలు 157 మందికి రూ.3.07 లక్షలు, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ 192 మందికి రూ.16.77 లక్షలు, పెన్షన్ కానుక 638 మందికి రూ.5.85 కోట్లు, చేయూత 261 మందికి రూ.1.18 కోట్లు, ఆసరా 619 మందికి రూ.1.66 కోట్లు, సున్నావడ్డీ 744 డ్వాక్రా గ్రూపులకు రూ.16.71 లక్షలు, కాపు నేస్తం 66 మందికి రూ.25.95 లక్షలు, ఈబీసీ నేస్తం 38 మందికి రూ.10.65 లక్షలు, ఆరోగ్యశ్రీ 117 మందికి రూ.60.63 లక్షలు, ఆరోగ్య ఆసరా 69 మందికి రూ.5.13 లక్షలు, హౌసింగ్ లబ్ధిదారులు 29 మందికి రూ.39.17 లక్షలు, వైఎస్సార్ బీమా 11 మందికి రూ.17.85 లక్షలు, వాహనమిత్ర 50 మందికి రూ.13.90 లక్షలు, జగనన్న చేదోడు 12 మందికి మూడు లక్షలు, తెల్లకార్డుదారులకు ప్రత్యేక కోవిడ్ సాయం 970 మందికి రూ.9.70 లక్షలు, జగనన్న తోడు 43 మందికి రూ.22,496 కలిపి డీబీటీ కింద మొత్తం రూ.15.40 కోట్లు అందజేశారు.


తాడంకిలో నిర్మాణం పూర్తయిన రైతు భరోసా కేంద్రం

నాన్ డీబీటీ, అభివృద్ధి పనులు..

ఇంటి స్థలాలకు చెల్లించిన పరిహారం రూ.81.18 లక్షలు, జగనన్న విద్యాకానుక 227 మందికి రూ.16.12 లక్షలు, 8వ తరగతి విద్యార్థులు 29 మందికి రూ.3.83 లక్షలు, జగనన్న తోడు రుణాలు 128 మందికి రూ.23.83 లక్షలు, గోరుముద్ద 239 మందికి రూ.23.67 లక్షలు, సంపూర్ణ పోషణ 227 మందికి రూ.42.51 లక్షలు, ఇంటింటికీ రేషన్ 1063 మందికి రూ.2.32 కోట్లు, నాడు–నేడు కింద రూ.1.73 కోట్లతో హైస్కూల్ అభివృద్ధి, గడప గడప మన ప్రభుత్వ నిధులు రూ.20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం, రూ.30.68 లక్షలతో గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణం, రూ.40 లక్షలతో సచివాలయ భవనం, రూ.21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రం, రూ.17.50 లక్షలతో విలేజ్ క్లినిక్ నిర్మాణం చేపట్టి పూర్తి చేశారు. మరో రూ.26.92 లక్షలతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేసినట్లు సర్పంచ్ జంపాన ధనలక్ష్మి తెలిపారు. ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, జెడ్పీటీసీ యేసుగ వెంకట రమణకుమారి, ఎంపీటీసీ కూచిపూడి శ్రీలక్ష్మిల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు చెప్పారు. రెడ్డిపాలెంలో డ్రెయినేజి, తాడంకి గ్రామంలో ప్రధాన రహదారి, యాదవ, పంచాయతీ బజార్లలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి అంచనాలు రూపొందించి పంపామని, నిధులు మంజూరు కాగానే పనులు చేపడతామని ధనలక్ష్మి తెలిపారు. గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌కు జెడ్పీటీసీ, సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.


తాడంకిలో నిర్మాణం పూర్తయిన వైఎస్సార్ విలేజ్ క్లినిక్


తాడంకిలో సచివాలయ భవనం

అన్ని వర్గాల అభ్యున్నతికి సీఎం జగన్ కృషి

- ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- పామర్రు సచివాలయం–5లో గడప గడపకు మన ప్రభుత్వం

పామర్రు: రాష్ట్ర ప్రజలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన అందిస్తూ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. పామర్రు గ్రామంలోని సచివాలయం–5 పరిధిలోని పలు ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధికి సంబంధించిన కరపత్రాలను అందజేశారు. సంక్షేమ పథకాలను వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల పక్షపాతిగా సీఎం జగన్ పేరుతెచ్చుకున్నారని అన్నారు. పామర్రు నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేశామని అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి ప్రత్యేక స్పందన లభిస్తోందని అన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఇంత సంక్షేమ పాలన అందిస్తున్న జగన్‌ను రానున్న కాలంలో మరలా ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్‌ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఏ రమాదేవి, ఎంపీటీసీలు తాడిశెట్టి శ్రీనివాసరావు, పీ రత్నకుమారి, బోగిన వెంకటేశ్వరమ్మ, పార్టీ నాయకులు కుందేటి రాణి, నవుడు సింహాచలం, ఎం.సుబ్రమణ్యం, గ్రామ కార్యదర్శి అబ్దుల్ సలీం తదితరులు పాల్గొన్నారు.


సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

క్రీస్తు బోధనలు అనుసరణీయం

పామర్రు: క్రీస్తు బోధనలు అందరికీ అనుసరణీయమని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక గాస్పెల్ ప్రార్థనా మందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీక్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే మంగళవారం పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి క్యాండిల్స్‌ను వెలిగించారు. అనంతరం నూతన సంవత్సర కార్యలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత విశ్వాసానికి అనుగుణంగా సంప్రదాయాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని అన్నారు. ప్రభువు చూపిన మార్గంలో పయనిస్తూ తోటి వారి పట్ల క్షమ, దయ గుణాలను కలిగి ఉండాలని అన్నారు. ప్రభువు సేవతో పాటు పాస్టర్లు సమాజ సేవల్లో పాల్గొనాలని కోరారు. క్రైస్తవుల అభ్యున్నతికి సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. రానున్న కాలంలో సీఎం జగన్‌కు అందరూ తమ సహాయ సహకారాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, చర్చి పాస్టర్ బ్రదర్ శామ్యూల్, ఎంపీటీసీలు తాడిశెట్టి శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్ కూసం పెద వెంకటరెడ్డి, స్థానికులు జమీల్ పలు చర్చిల పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ పార్టీ నాయకులు

ఏసు చూపిన మార్గం అనుసరణీయం

ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ

కైకలూరు: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఐక్య గ్రాండ్ క్రిస్మస్ వేడుక మంగళవారం జరిగింది. డాక్టర్ జాన్ విక్టర్, బ్రదర్ పాట్రిక్ పాల్ నిర్వహణలో జరిగిన వేడుకలో క్రిస్మస్ సందేశాన్ని ఏలూరు మన్నా చర్చి, యేసయ్య దీవెన టీవీ వర్తమానికులు ఎం.జ్యోతిరాజు అందించారు. ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వేంపాడుకు చెందిన మణి సాంగ్స్ బ్రదర్ బి.రమేష్, అరుణ, బాబీ, పీటర్ బ్రదర్స్ యేసు పాటలు ఆకట్టుకున్నాయి. ప్రేమ విందును ఏర్పాటు చేశారు. కైకలూరు సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, ముదినేపల్లికి చెందిన రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టరు గంటా సంధ్య, నాయకులు సోమల శ్యామ్‌సుందర్, సాధు కొండయ్య, మోట్రూ ఏసుబాబు, దానం ప్రసాద్, బీజేపీ ప్రభాకర్, కాకర్ల శ్రీనివాసరావు, వివిధ గ్రామాల పాస్టర్లు, దైవ సేవకులు పాల్గొన్నారు. మండవల్లి మండలం అయ్యవారి రుద్రవరంలో జరిగిన ఐక్య క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే డీఎన్నార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


కైకలూరు ఐక్య క్రిస్మస్ వేదు ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ

రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలి

గుడివాడ ఆర్డీవో పద్మావతి

గుడివాడరూరల్: ఎన్నికల అధికారులకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని గుడివాడ ఆర్డీవో పి.పద్మావతి కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గుడివాడ మండలం, అర్బన్ ప్రాంతాల్లో ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పుల విషయంలో బీఎల్‌వోలకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకారం అందించాలని కోరారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. యువత ఓటు నమోదు ప్రక్రియలో భాగం కావాలన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమతమ నాయకులను ఓటు ద్వారా ఎన్నుకోవాలని ఆర్డీవో కోరారు. అనంతరం ఈవీఎంల గురించి రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు ఏ విధంగా వినియోగించుకోవాలి, తదితర అంశాలను క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.ఆంజనేయులు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ బి.లోకరాజు, ఆర్ఐ నాగబాబు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వీఆర్వోలు, రెవెన్యూ అధికారులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో పద్మావతి

మెరుగైన విద్యుత్ సేవలే లక్ష్యం

పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

పామర్రు: ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను సకాలంలో అందించడమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. ఉప కార్యనిర్వాహక ఇంజినీరు(ఆపరేషన్స్), ఉప విద్యుత్ రెవెన్యూ నూతన భవన కార్యాలయాన్ని మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నూతన భవన నిర్మాణాన్ని రూ.42 లక్షలతో నిర్మించామన్నారు. విద్యుత్ శాఖ సీఎండీ జె.పద్మాజనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు అన్ని రకాల సేవలను ఇక్కడ అందుతాయని తెలిపారు. విద్యుత్‌శాఖ డీఈఈ కె.సుందరరావు, ఏఈఈలు మోహన కృష్ణ, డి.శ్రీనివాసరావు, రమేష్‌బాబు, జేఏవో టీ ఎలిజిబెత్ రాణి, పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్‌ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్ కూసం పెద వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ దేవిరెడ్డి బాల వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్నసమారాధన

మండవల్లి: మండవల్లిలోని నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో 40వ వార్షిక షష్ఠి మహోత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. అన్నసమారాధనలో మండవల్లి, గన్నవరం, కొర్లపాడు, పెరికెగూడెం, మొఖాసాకలవపూడి, అయ్యవారిరుద్రవరం తదితర గ్రామాలకు చెందిన 2,500 మంది భక్తులు స్వామివారి ప్రసాదం స్వీకరించారు. మల్లేశ్వరస్వామి ఆలయ చైర్మన్ కొల్లా కృష్ణ, గుడివాడ బాలాజీ, గుడివాడ బాబీ, బండి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీతో మరింత మెరుగైన వైద్యం

కురుమద్దాలి(పామర్రు): డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కార్డు ద్వారా ఉచిత వైద్యం, మంచి సదుపాయాలు కల్పించినట్టు పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని కురుమద్దాలి గ్రామంలో వైఎస్సార్‌హెల్త్ కార్డులను మంగళవారం ప్రారంభించారు. పేదలకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలనే ఉద్దేశంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేడు రూ.25 లక్షల వరకు వైద్య సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. కనుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కురుమద్దాలి గ్రామంలో 315 హెల్త్ కార్డులు మంజూరయ్యాయని తెలిపారు. పీహెచ్‌సీ వైద్యులు వేదాంతం వంశీ కృష్ణ, వైస్ ఎంపీపీ ఆరుమళ్ల రమాదేవి, గ్రామ సర్పంచ్ జీ విజయ భారతి, గ్రామ కార్యదర్శి అంజనాదేవి, పార్టీ నాయకులు బుజ్జి, రామారావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


కురుమద్దాలిలో జగనన్న ఆరోగ్యశ్రీ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అశోక్‌కుమార్

వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

ముదినేపల్లి రూరల్: స్థానిక పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. సమావేశంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ ముఖ్య అతిథిగా మాట్లాడారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యసేవలందించాలని కోరారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు. పీహెచ్‌సీలో అందిస్తున్న వైద్యసేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, పీహెచ్‌సీ వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న పాలన మళ్లీ రావాలంటున్న జనం

గుడివాడ టౌన్: 'ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలి' కార్యక్రమం మంగళవారం పట్టణంలోని 17వ వార్డు సచివాలయం వద్ద జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలపరిపాలనలోజగన్ మోహనరెడ్డి 17వ వార్డుకు సంబంధించి 2,856 మంది లబ్ధిదారులకు ప్రత్యక్షంగా రూ.8 కోట్ల 63 లక్షల 1,157, 1,074 మంది లబ్ధిదారులకు రూ.3 కోట్ల 73 లక్షల 46 వేల 892, మొత్తం రూ.12 కోట్ల 36 లక్షల 48 వేల 49 అందజేశారని అన్నారు. డాక్టర్ మలిరెడ్డి రవి, మాదాసు వెంకట లక్ష్మీకుమారి, షేక్ బాజీ, రేమల్లి నీలాకాంత్, ఎ. కృష్ణమోహన్,దారం ఏడుకొండలు, హారిక పాల్గొన్నారు.

ముదినేపల్లి రూరల్: ప్రజలకు పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అమలు కావాలంటే ముఖ్యమంత్రిగా జగనన్నే దీర్ఘకాలం కొనసాగాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. మండలంలోని ఊటుకూరులో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. తొలుత గ్రామంలో పార్టీ పతాకాన్ని, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. పార్టీ మండల అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, నాయకులు కోమటి విష్ణువర్ధన్, పత్తి శ్రీను, దూసనపూడి ప్రవయ్యదాసు, రామకృష్ణ, పేతు రాజా, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.


సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ

అభివృద్ధిని చూసి ఆదరించండి

కైకలూరు: రాచపట్నంలో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమం మంగళవారం జరిగింది.సంక్షేమ పథకాల బోర్డు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. సంక్షేమ పథకాల బ్రోచర్లను పంపిణీ చేశారు. ఎంపీపీ అడవి కృష్ణ మాట్లాడుతూ గ్రామంలో రూ.27 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయన్నారు. భట్రాజు శివాజీ, సర్పంచ్ అల్లూరి మంగారావు, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, చెరుకువాడ బలరామరాజు, గోప వరం సర్పంచ్ ఉలిసి వసంతకుమారి, షేక్ రఫీ, లక్ష్మణ్, ఈదా మురళీకృష్ణ, పండుబాబు, సిబ్బంది,గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

మండవల్లి: మండలంలోని మొఖాసాకలవపూడిలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యాన చైర్మన్ తాతినేని పద్మావతి, సీఈఓ శ్యామ్ మనోహర్ ఆదేశానుసారం నాబార్డ్ సౌజన్యంతో డిజిటల్ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది. స్థానిక బ్రాంచ్ మేనేజర్ రాజులపాటి సత్యనారాయణ, సూపర్‌వైజర్ పరచూరి చంద్రకాంత్, సొసైటీ అధ్యక్షుడు గుడివాడ వరప్రసాద్, సెక్రటరీ కంచర్ల రాజేష్ పాల్గొన్నారు.

షష్ఠి ఉత్సవాలకు పోటెత్తిన భక్తులు

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం –చేవూరుపాలెం సెంటర్లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ షష్ఠి ఉత్సవాలకు భక్తులు పోటెత్తుతున్నారు. స్వామివారికి మంగళవారం ప్రీతికరమైన రోజు కావడంతో భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసి స్వామివారి పుట్టలో పాలు పోసి దర్శించుకున్నారు. సాధారణ రోజుల్లో ప్రతి మంగళవారం స్వామికి భక్తులు అభిషేకాలు చేయిస్తారు. ఉత్సవాల సందర్భంగా వీటిని రద్దు చేయడంతో సాధారణ దర్శనం చేసుకోవాల్సి వచ్చింది. భక్తులు అధిక సమయం క్యూలైన్లలో వేచి ఉండాల్సి వచ్చింది. పాల పొంగళ్లశాల వద్ద మహిళలు నైవేద్యాలు తయారు చేసి క్యూలైన్లలో నిలబడి స్వామికి సమర్పించారు. నాగబంధాల వద్ద పూజలు చేసేందుకు మహిళలు పోటెత్తారు. గోశాల వద్ద గోవులకు పూజలు చేశారు.

కనులపండువగా కల్యాణం

స్వామి, అమ్మవార్ల కల్యాణం సోమవారం రాత్రి కన్నులపండువగా జరిగింది. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, శ్రీ వల్లీ దేవసేన అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను అలంకరించి ఆలయ ప్రధాన అర్చకుడు తోలేటీ వీరభద్రశర్మ ఆధ్వర్యంలో అర్చకులు పాలకవర్గ సభ్యులు కల్యాణ వేదికపైకి తోడ్కొని వచ్చారు. కల్యాణ వేదికపై వేదమంత్రాలు, మంగళవాయిద్యాల మధ్య కల్యాణ తంతు నిర్వహించారు. సహాయ కమిషనర్ నేల సంధ్య, ఉత్సవ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.



నాగబంధాల వద్ద పూజలు చేస్తున్న మహిళలు


స్వామి, అమ్మవార్ల కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

కలిదిండి: మండలంలో పెదలంక, కోరుకొల్లు, సానారుద్రవరం, కొండగి పలు గ్రామాల్లో మంగళవారం షష్ఠి మహోత్సవాలు వైభవంగా జరిగాయి. రెండో రోజు పెదలంకలో పార్వతి సమేత నాగేశ్వరస్వామి విశేషాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పుట్టలో పాలు పోసి పూజలు చేశారు. ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. విజయవాడ నటరాజ నృత్య కళానికేతన్ ఆధ్వర్యాన నాట్య ప్రదర్శన ఆకట్టుకుంది.

జిల్లా సైన్స్ ఫెయిర్‌కు ఎంపిక

కాజ(మొవ్వ): ఈ నెల 20వ తేదీన ఉయ్యూరులో జరిగే కృష్ణా జిల్లా సైన్స్ ఫెయిర్‌కి మొవ్వ మండలం కాజ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రూపొందించిన అంశం ఎంపికైందని పాఠశాల హెచ్‌ఎం టీవీ రమణి తెలిపారు. ఈ నెల 16న జరిగిన పాఠశాల స్థాయి పోటీల్లో, 18న జరిగిన మండల స్థాయి పోటీల్లో సైన్స్ ఫెయిర్ పోటీలు నిర్వహించినట్లు వివరించారు. వ్యవసాయ విభాగంలో కాజ విద్యార్థులు టీ ఫణిజగన్, ఎం.వెంకట్ రూపొందించిన యానిమల్ అండ్ బర్డ్ గన్ అంశం మండల స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచినట్లు వెల్లడించారు. విద్యార్థులను, గైడ్ టీచర్ కే రవి శంకర్‌లను మంగళవారం పాఠశాలలో అభినందించారు. ఈ పోటీల్లో మొవ్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఆర్ చంద్రశేఖర్ రూపొందించిన ఆర్‌ఎఫ్‌ఐడీ సిస్టం అనే అంశం, పెడసనగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విద్యార్థి బి.వెంకట సుబ్బారావు రూపొందించిన ఆటో ఇరిగేషన్ అంశం జిల్లా పోటీలకు ఎంపికైనట్లు ఎంఈవోలు ఎం. శివకుమార్, కే శ్రీలక్ష్మి తెలిపారు.


ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం, గైడ్ టీచర్లు

సర్పంచ్ భార్యకు ఎమ్మెల్యే పరామర్శ

మండవల్లి: మండలంలోని అయ్యవారిరుద్రవరం సర్పంచ్ బోనం శేషగిరి సతీమణి మాధవిని మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) పరామర్శించారు. ఇటీవల ఆమె అనారోగ్యానికి గురికావడంతో స్వగృహానికి వెళ్లి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్(రాము), ఎంపీటీసీ సభ్యుడు చిన్ని శ్రీకృష్ణ యాదవ్, ఉప సర్పంచ్ ఇంటి నాగరాజు ఉన్నారు.

ఘనంగా చిన్నయసూరి జయంతి

గుడివాడ టౌన్: తెలుగు భాష అభివృద్ధికి చిన్నయసూరి రూపొందించిన బాలవ్యాకరణం గట్టి పునాది వేస్తుందని గుడివాడ తహసీల్దార్ కె.ఆంజనేయులు అన్నారు. మంగళవారం స్థానిక షా గులాబ్ చంద్ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో పరవస్తు చిన్నయసూరి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ తెలుగు భాష అభివృద్ధిలో అనేకమంది శ్రమదాగి ఉందన్నారు. అందులో చిన్నయసూరి ప్రముఖులన్నారు. ఈ సందర్భంగా విద్యావేత్త ఇరుకొల్లవల్లూరి వెంకట రమణకు చిన్నయసూరి పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి బీరం వెంకట రమణ, డీఆర్‌బీ ప్రసాదు, అవిర్నేని వెంకటేశ్వరరావు, గాదె మోహన్‌బాబు, ప్రవల్లిక, భానుశంకరరావు, రామకృష్ణ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


చిన్నయసూరి పురస్కారం అందజేస్తున్న నిర్వాహకులు

క్లుప్తంగా

హమీద్‌కు ఎమ్మెల్యే అభినందనలు



కైకలూరు: వైఎస్సార్ సీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ జాయింట్ సెక్రటరీగా కైకలూరుకు చెందిన అబ్దుల్‌హమీద్ ఇటీవల నియమితులయ్యారు. మంగళవారం ఆయన కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్)ను ఇంటి వద్ద కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మైనార్టీల సంక్షేమానికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఆయనకు సూచించారు. హమీద్ వెంట వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, ఏఎంసీ డైరెక్టర్ షేక్ మూసా, అబ్దుల్ సిరాజ్, ఎస్డీ బాషా, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ షేక్ రఫీ, సయ్యద్ అమీర్, మహమ్మద్ జహీరుద్దీన్, వైఎస్సార్ సీపీ నాయకుడు దండే రవిప్రకాష్ ఉన్నారు.

రోల్ మోడల్‌గా జగనన్న గ్రీన్ విలేజ్

ఎమ్మెల్యే డీఎన్నార్



కైకలూరు: జిల్లాలోనే కైకలూరు జగనన్న గ్రీన్ విలేజ్ రోల్ మోడల్‌గా నిలుస్తోందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. కాలనీలో నిర్మాణ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ త్వరగా నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఇప్పటికే కాలనీలో మౌలిక సౌకర్యాలు కల్పించామన్నారు. లబ్ధిదారులకు నిర్మాణంలో సమస్యలు ఏర్పడితే హౌసింగ్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వలంటీర్లు దృష్టికి తీసుకురావాలన్నారు. హౌసింగ్ సిబ్బంది ఉన్నారు.

అంతర్జాతీయ కరాటే పోటీల్లో ప్రతిభ



పామర్రు: అంతర్జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో ప్రతిభ చూపిన స్థానిక ఏఎస్‌ఎం హైస్కూల్ విద్యార్థులను మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఏఎస్‌ఎం ప్రిన్సిపాల్ ఏ పూర్ణచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన గుంటూరు జిల్లా అమరావతిలో జరిగిన అంతర్జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో విశేషమైన ప్రతిభకనబర్చి విజేతలుగా నిలిచారన్నారు. వి.హర్షిత్, ఏఅస్మిత్‌లు ప్రథమస్థానంలో రాణించారన్నారు. ఆరు రజితపతకాలను, నాలుగు కాంశ్య పతకాలను సాధించారని తెలిపారు. అనంతరం విజేతలైన విద్యార్థులను, కోచ్ వీవీ రామకృష్ణను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన

గుడివాడ టౌన్: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ వినియోగంపై ఆర్డీఓ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు ఆర్డీఓ పి. పద్మావతి మంగళవారం తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 2 యూనిట్లు ఏర్పాటు చేశామని,వివిధ ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈనెల 12వ తేదీ నుంచి ఈ ప్రక్రియ ప్రారంభించామని ప్రజలకు ఈవీఎంలతో పాటు ఈవీప్యాడ్‌లు ప్రయోజనం సైతం వివరిస్తున్నామన్నారు. దీని ద్వారా ఓటరు తాను ఎవరికి ఓటు వేసింది తెలుస్తుంది. కనుక ఓటరుకు ఓటుపై స్పష్టత ఉంటుందన్నారు. డీటీ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

కలిదిండి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. వివిధ పాఠశాలల విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ప్రదర్శనను ఎంఈవోపి.ప్రభాకర్‌రావు ప్రధానోపాధ్యాయులు, సైన్స్ టీచర్లు పరిశీలించారు. ఎంఈవో మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్‌లో వ్యక్తిగత విభాగంలో మొదటి బహుమతి కలిదిండి జెడ్పీహెచ్‌ఎస్ పి.గ్రీష్మ, ద్వితీయ బహుమతి కోరుకొల్లు జెడ్పీహెచ్‌ఎస్ జేవీ సురేష్, గ్రూపు విభాగంలో మొదటి బహుమతి సౌమ్యలక్ష్మి, షరూఫ్ ఉన్నీసా, ద్వితీయ రవితేజ, సురేష్, తృతీయ బహుమతి యోగేష్, స్వామిశేఖర్ పొందినట్లు తెలిపారు. బహుమతులు అందజేశారు.

హైస్కూల్‌కు ఎక్స్‌లెన్స్ అవార్డు

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు ఏఏఎస్‌ఎమ్ అండ్ వీవీ ఆర్‌ఎస్‌ఆర్ హైస్కూల్‌కు హైదరాబాద్ హైటెక్ సిటీ ప్రాంగణంలో ఈ నెల 15, 16వ తేదీల్లో నిర్వహించిన ఇటీ–టెక్స్ కాన్ఫరెన్స్, స్కూల్ ఎక్స్‌లెన్స్ అవార్డుల మహోత్సవంలో ఎక్స్‌లెన్స్ అవార్డును అందించారు. ఈ విషయాన్ని ఆయన మంగళవారం హైస్కూల్ డైరెక్టర్ నారాయణం శ్రీనివాసమూర్తి, హెచ్‌ఎమ్ జి.మురళీకృష్ణ విలేకరులకు తెలిపారు. వారిని కాలేజీ చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, అధ్యక్షుడు వల్లభనేని సుబ్బారావు, కార్యదర్శి సత్యనారాయణ, సహ కార్యదర్శి రామకృష్ణ అభినందించారు.

డాక్టర్ లక్ష్మణరావుకు ఫెలోషిప్ అవార్డు

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు వీవీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావుకు ఫెలోషిప్ అవార్డు లభించింది. ఈ విషయాన్ని ఆయన మంగళవారం విలేకరులకు తెలిపారు. అసోసియేషన్ ఆఫ్ బయోటెక్నాలజీ ఇన్ ఫార్మసీ ఫెలోషిప్ అవార్డును ఫార్మాలో విశిష్ట సేవలు అందించిన డాక్టర్ లక్ష్మణరావుకు గుంటూరు జిల్లా వడ్డేశ్వరం కేఎల్ విశ్వవిద్యాలయంలో సోమవారం నిర్వహించిన జాతీయ సదస్సులో అందించారన్నారు. ఆయన్ను కాలేజీ చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, కార్యదర్శి సత్యనారాయణ, సహ కార్యదర్శి రామకృష్ణ అభినందించారు.